50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. ND. 18 ఏడ్ప్రతి 50 పైసలు శుక్రవారం 7-11-1980

రామా స్టీల్స్:
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3
ఫోన్: 2017 రెసి: 2027
అన్నిరకముల ఇనుపసామానులు,
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
షా ఈస్ట్ కోస్ట్ కంపెనీ ద్వారా
రాక్షసి బొగ్గు (కోక్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 45

"విమల్" వారి
దీపావళి శుభాకాంక్షలు!
VIMAL
ఆథరైజ్‌డ్ షోరూం
కాపువీధి - నెల్లూరు.
ఫోన్ : 2420

## 'త్వమేవ శరణం మమ'!

"అన్యధా శరణంనాస్తి
త్వమేవ శరణంమమ
తస్మాత్ కారుణ్యభావేన
రక్షరక్ష మహేశ్వరి"

4 వేది సాయంత్రం పార్టీ సమావేశంలో, శ్రీమతి ఇందిరాగాంధీ సాన్నిధ్యంలో ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ప్రసంగం విన్నతర్వాత ఈ పరికించుకికి పై శ్లోకం స్మురణకు వచ్చింది. ఆ సందర్భంలో "మహేశ్వర" అన్నమాటే "మహేశ్వరి" గా మేము మార్చడంలోని భావం ఇందిరాగాంధీ సన్నిధిలో, ముఖ్యమంత్రి ఆమెనుద్దేశించి మాట్లాడమే!

అంజయ్యగారు తనకు ఇందిరాగాంధీ పట్ల వున్న భక్తిప్రపత్తులన్నిటినీ అక్కడ ప్రకటించుకున్నారు. ఆమే తనకు ఆశ అన్నారు; ఆమే తనకు ధైర్యమన్నారు; ఆమే తన కులదేవతన్నారు (ఇలవేల్పు అన్నభావంతో ఏమో); తాను ఆమె తండ్రి అయిన జవహర్లాల్‌కు, ఆమెకు కూడా విధేయుడనన్నారు. ఇంకేమేమో అన్నారు. ఇవన్నీ ఆమె ముఖప్రీతికి చెప్పినవికావు, పొగడ్తలుకావు; హృదయగతమైన అంజయ్యగారి భావాలు ఆ సమయంలో వెల్లడికి వచ్చాయేమో ననిపించింది. సామాన్యుడైన తనవంటివాడ్ని ఒక రాష్ట్రాధిపతిని చేసిన నాయకురాలి పట్ల ఆటువంటి భక్తిభావం వుండడం సహజమే.

—కొరవ 7 వ పేజీలో

### పాతవి రద్దు?

తన అధికారాంతపు దినాల్లో చెన్నారెడ్డిగారు నియమించిన కార్యవర్గాన్ని, వ్యవసాయ మార్కెట్ కమిటీలను అంజయ్య ప్రభుత్వం రద్దుచేయవచ్చునని ఒక వదంతి. లేకుంటే మంత్రిత్వం మీద ఆశలు పెట్టుకున్నవారికి పదవుల సర్దుబాటు చేయలేరుగదా!

## సమితులనుకూడా శాసనసభ్యులకు అప్పగిస్తారా?

పంచాయతీ సంస్థల ఎన్నికలు వెనుకబడిపోయేకొలదీ, ప్రభుత్వాలుమారేకొలదీ, కొత్తకొత్త ఆలోచనలు పుట్టుకొస్తున్నాయి.

చెన్నారెడ్డిగారు పదవిమీదకు వస్తున్న వచ్చిన వారందరికీ ఓటింగు హక్కు కల్పించి, సమితులకు, పరిషత్‌లకు సంబంధం లేకుండా కౌన్సిలర్లనే కొత్త పదవులను సృష్టించి, రిజర్వేషన్లు ఏర్పరస్తూ ఎన్నికలు జరిపించుటకు చట్టాన్ని సవరించారు. సమితి అధ్యక్షుల్ని ప్రజలు నేరుగా ఎన్నుకునే వీలు కలిగించారు. ఎన్నికలు మాత్రం జరపలేక పోయారు; పదవినుండి దిగిపోయారు.

ఇప్పుడు కొత్తముఖ్యమంత్రి

—కొరవ 7 వ పేజీలో

రైతులకు మా దీపావళి శుభాకాంక్షలు

రేట్లు తగ్గుదల - పని అధికం - ఖర్చుతక్కువ

మా ఎస్కార్ట్ 345
ట్రాక్టర్ ఖరీదు : రూ. 55,154 లు.
(ఎక్సైజ్ సుంకంతో + పన్నులు అదనం)




ఎస్కార్ట్ 345 ప్రత్యేక లక్షణాలు

1. ఎస్కార్ట్ 345 ట్రాక్టర్‌కు-
35 హెచ్. పి.- 2200 ఆర్. పి. యం. 2 సిలిండర్లు కల్గిన వాటర్ కూల్డ్ ఇంజన్.

2. గేర్ స్పీడ్- (కిలోమీటర్లలో)

| | | | |
|---|---|---|---|
| 1. — 2.16 | 4. — 8.74 | Revers | |
| 2. — 4.19 | 5. — 16.90 | Low | 1.81 |
| 3. — 6.70 | 6. — 27.05 | High | 7.34 |

3. హైడ్రాలిక్స్ :
3 లీటర్ల ఆటోమేటిక్ డెప్త్, డ్రాఫ్ట్ పొజిషన్ కంట్రోల్

4. గ్యారంటీ :
డెలివరీ నాటి నుండి 12 నెలలు గాని, 1000 పని గంటలు గాని ఏదిముందైతే అది.

5. రొంపి దుక్కిలో బురద నీళ్ళు హౌసింగ్‌లో పోకుండా సీల్డ్ హౌసింగ్

నెల్లూరు, చిత్తూరు, కడప అనంతపూర్, కర్నూలు జిల్లాలకు డీలర్లు :

గోల్డ్ ఫీల్డ్స్

నం. 8 పాత పోస్టాఫీస్ రోడ్ - నెల్లూరు-3.
ఫోన్ : 634, ఇల్లు : 1704

# డిసెంబరులో నారుపోసినా ఎకరానికి రెండుపుట్ల పంట

[ఈ సంవత్సరం నెల్లూరు జిల్లాలో మాగాణిలో మొలగొలుకు అరవైశాతానికి పైగా సాగుకాలేదు. విశాలికా త్రైలో వర్షం పున్నా, మొలగొలుకు అదనుపోయింది అందువల్ల డిసెంబరులో వేరే తక్కువ కాలపు వరిరకాలు వేసుకోవాలి. ఆ అదను ఐ. ఆర్. 20కి చాల అనుకూలం. కాని అది 135 రోజులపంట; ఈసారి అంత దీర్ఘకాలానికి సరిపోయేనీరు అందుబాటవు తుందనే నమ్మకంలేదు. అందువల్ల ఇంకా తక్కువ వ్యవధి రకాలు సాగుచేసుకో వడం మంచిది. అందుకు అనుకూలమైన 2508, 1444, 13969 రకాల్లో, అధిక దిగుబడిరీత్యా చివరిరకం మేలని పరిశోధనలో తేలింది. ఆ పరిశోధనాంశాలే ఈ క్రింది వ్యాసం —సం. జ రై.]

వ్యవసాయం గుడ్డెద్దు చేలో బడ్డట్టు కాకూడదు. ఏవాతావరణంలో, ఏపద్ధతిలో, ఏరకం అయితే అధికఫలితాన్నిస్తుందో, దాన్నే సాగుచేయడం రైతు అలవర్చుకో వాలి. వరిలో హెచ్చుదిగుబడి పొందా లంటే, అనుకూల వాతావరణం చాలా ముఖ్యం. తగుమాత్రం ఉష్ణోగ్రత, స్వచ్ఛమైన సూర్యరశ్మి కావాలి: ఇవి సాధారణంగా నవంబరు, డిసెంబరు నెలలనుంచి మార్చి నెలాఖరుదాకా వుంటాయి.

- ఈ అనుకూల వాతావరణాన్ని గోదావరి డెల్టాప్రాంతంలో బాగా వినియోగించుకొం టున్నారు; ముందుగా రబీ వరినాట్లువేసి మంచిపంట సాధించగల్గుతున్నారు. మరి అటువంటి వ్యవసాయానికి నెల్లూరు జిల్లాలోకూడా అవకాశంలేకపోలేదు. ఐతే అందుకు తగిన వరిరకాలేవో, అవే సాగు చేస్తే తప్పక సత్ఫలితాలను పొందవచ్చు. రబీలో ముందుగా వరినాట్లు వేసుకోడానికి ఏఏరకాలు అనువుగావుంటాయో పరిశో ధించాల్సిందిగా నెల్లూరుజిల్లారైతు రక్షక సమాజం వారి చేసిన సూచన ననుసరించి, నెల్లూరు

> **జె. వెంకటరావు**
> **కె. శివనారాయణరావు**
> **కె. జనార్ధనరెడ్డి**
> (నెల్లూరు వరి పరిశోధనాకేంద్రం)

వరి పరిశోధనాకేంద్రం 1979-80 రబీలో పరిశోధనలు సాగించింది. వాటి వివరాలు వినండి–

మన్నారు (ఐ ఇ. టి 2508). ఎన్. ఎల్. ఆర్. 13969 (పోటా-కాకతీయ), రాశి (ఐ ఇ. టి 1444)- ఈ మూడు వరిరకాలు పరీక్షింపబడ్డాయి. మూడు రకాలను మూడుదఫాలుగా - అంటే, 5.2.79 తేది 20.12.79 తేది; 5.1.80 తేదిన నారుపోయడం జరిగింది. తర్వాత 27 రోజుల వయస్సుగల నారును ఈ క్రిందివిధంగా నాటారు- డిసెంబరు 5 తేది నారుపోసిన మూడురకాలను జనవరి 2 తేదీన నాటి, ఏప్రిల్ 3 తేదీన కోశారు; డిసెంబరు 20 తేది పోసిననారును జనవరి 17 తేదినాటి, ఏప్రిల్ 14 తేదికోశారు; జనవరి 5 తేది పోసిననారును ఫిబ్రవరి 1 తేదినాటి, ఏప్రిల్ 28 తేదీన కోశారు.

తులనాత్మకంగా చూస్తే, డిసెంబరు 5 తేదీ నారుపోసిన పంట సగటున అన్ని రకాలూ-దిగుబడి 4253 కిలోలు ఇచ్చింది. దీనివల్ల రబీలో ముందుగా సాగుచేయడం మేలని తేలింది. (8503 కిలోలు ఒకపుట్టి.) ఆ లెక్కన ఎకరాకు రెండుపుట్లు పండినా యన్నమాట!

ఇకపోతే, ధాన్యం దిగుబడిలో ఎన్ ఎల్ ఆర్ 13969 రకం హెక్టారుకు సగటున 4118 కిలోలు యిచ్చింది; రాశి 4003 కిలోలు యిచ్చింది. మన్నారు 3559 కిలోలుమాత్రం యిచ్చింది. కాని ఎన్. ఎల్. ఆర్. 13969 ముందుగా నారుపోసినప్పుడు హెక్టారుకు 4514 కిలోల దిగుబడినిచ్చి ఇతర రకాలను అధిగమించింది. (సుమారు రెండున్నర ఎకరాలు ఒక హెక్టారు. 4514 కిలో లంటే, హెచ్చుతక్కువ ఎకరాకు రెండుపుట్లూ ఐదు తూములు అన్నమాట.)

పై మూడురకాల పంట దిగుబడి (కిలోల్లో) పూతకొచ్చిన కాలం ఈ క్రింద చూడండి–

| నారు పోసిన తేది | హెక్టారు దిగుబడి (కిలోల్లో) | పూతకు పట్టినకాలం (రోజుల్లో) |
|---|---|---|
| **ఎన్. ఎల్. ఆర్. 13969** | | |
| డిసెంబరు 5 | 4514 | 84 |
| డిసెంబరు 20 | 4022 | 85 |
| జనవరి 5 | 3819 | 83 |
| **ఐ ఇ. టి 2508** | | |
| డిసెంబరు 5 | 3848 | 85 |
| డిసెంబరు 20 | 3414 | 88 |
| జనవరి 5 | 3414 | 84 |
| **రాశి** | | |
| డిసెంబరు 5 | 4398 | 90 |
| డిసెంబరు 20 | 3848 | 88 |
| జనవరి 5 | 3762 | 86 |

ఈ మూడురకాల సగటు హెక్టారు దిగుబడి- డిసెంబరు 5- 4253 కిలోలు; డిసెంబరు 20. 3762 కిలోలు; జనవరి 5 3665 కిలోలు.

నారుపోసినప్పట్నుంచి వెన్నుతీసేదాకా పున్న కాలపరిమితి (Flowering duration)లో, మొక్క ఎత్తు (plant height) లో కాని ఒక తేదికి నారుకు మరొక తేది నారుకు, ఏరకంలోకూడా పెద్ద తేడా లేదు. కానీ మామూలు ఎద గారులో కానీ, రబీలోగాని వేసినప్పుడు, వెన్నుతీయడానికి పైరకాలు 75 నుంచి 85 రోజులు పట్టగా, ముందుగా రబీ (రెండవ) పంట వేసినప్పుడు నాలుగైదు రోజులు వెన్నుతీయడం ఆలస్యమైంది.

ఇట్లా ముందుగా వేయడంవల్ల, వరి పంటకు కావల్సిన నీరు ఆదా అయి, ఎక్కువ విస్తీర్ణం సాగుచేసుకోడానికి అవకాశం ఏర్పడుతుంది. ఆ సీజన్‌లో వరికి కావల్సిన వేడిమి, కాంతి, తేమ వుండడం వల్ల పంట దిగుబడి బాగుంటుంది.

—కొరవ 11వ పేజీలో




**YUSUFF DRESSES**

యూసఫ్ డ్రెస్సెస్

19. జలగం వెంగళరావు బిల్డింగ్స్.
ట్రంకురోడ్ - నెల్లూరు.
ఫోన్ : 1896

పలురకములైన రెడీమేడ్ దుస్తులు, గౌనులు, మాక్సీలు మిని ఫ్రాక్స్ స్టైప్‌లాగా, బాబా సూట్స్ లంగాలు, బనియన్లు స్కూల్ యూనిఫారములు సరిక్రొత్త రకములు.ఆధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోని వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.
కిడ్స్ లుంగీలు, పైలేడి బ్రాసియర్సు మా ప్రత్యేకత.

ఒకసారి విచ్చేయండి!

# కబీరు రెడ్డిపై అరవయ్యేళ్ళనాటి కవి ప్రశంస!

అభిరాలా కీర్తిశేషులే ఆయన 'కబీరు రామచంద్రారెడ్డి' గారి కీర్తిప్రతిష్టలు 'కరిథిన్ గిరిథిన్' అనేంత అతిశయోక్తి ప్రాయంగా పెరిగిందీలేందీ తెల్లాలేచెప్పాలి. మొత్తానికి ఆంధ్ర నాటకరంగంలో ఒక వెలుగు వెలిగిన మేటినటుడే పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి. నా బాల్యంలోనే ఆయన నటనాకౌశలం చూడలేదంటే మరి చూడ లేదన్నమాటే. అయినా, పత్రికా, పుస్తక తీనైన నేమ, ఆయన గురించి జనమంచి శేషాద్రిశర్మ పద్యరూపంలో చేసిన ప్రశంస 1926 ఏప్రిల్ 16 నాటి 'ఆంధ్ర పత్రిక'లో చూశాను. వాటిని క్రింద యిస్తున్నాను

"శ్రీయుత పర్వతరెడ్డి రామ చంద్రారెడ్డి'' పై రచింపబడిన పద్యములు–

—జనమంచి శేషాద్రిశర్మ
(కడప)

చ॥ సరసత(గాంచి, సాధు జనసంఘము
మెలస(జాలివంత వా
క్పురుచిరశక్తి మించిన యశోభిత
మార్గము నాశ్రయించి సా
ధు రతిని బెంచి సర్వజన దూష్యుల
బొందు( బరిత్యజి(జి)ంచి యు
ర్వర( జెలువారుదీవు గుణ
రత్నవిభూషణ, సాధుపోషణా,

సీ॥ వసుధ( బర్వతరెడ్డివంశ పారావార
శీతాంశుసముండవై చెల(గినావు,
విద్వత్సమూహంబు వినుతిచేయగ(జాలు
వాగ్వైభవంబున వరలినావు,
నిర్మలతమ యశోపిహారరుచి కళా
వ్యాప్తి దిక్కులయందు( బ్రాకినావు,
శాంతము ఖానేక సద్గుణవితతిచే
సజ్జనార్పిత( జెర(జాలినావు.

తే॥ నీ జన్మమే యిల సార్థకంబు
ద్రవ్య మామీదవిద్య వితంతికళలు
రసికలేయు పౌరకులయెదల వికాసిలుటవ
నరుదనెరు నరి( బొంద్రోరి కార్యవర్య!


> **పెన్న అలలు**
> ★
> **కె. వి. రమణారెడ్డి**

క॥ వినువిని వినతి యొనరువంగా
ననువగు సద్గుణవిరాజమలరెడు పీయం
దును, దాపియుంరు కాంతిమె
చను ముఖ్యంబనంగ రామచంద్రారెడ్డీ!

క॥ శరదమృతభాను కిరణ
శర్కర శీతల దివ్యకీర్తి కాంతారత్నా
దరణ సుపాటీకృత వా
క్చి (ఙ్మి) రవా పండిత కవీంద్ర
వినమైకరణా.

క॥ అనఘము సాధుసమార్పణ(

—కొరవ 8 పేజీ కొరవ



# నెల్లూరు చుట్టూపక్కల్లో
## విమర్శకుడు

### నెల్లూరు మంత్రిత్వం

ఈ గొడవలు, ఎవరెవరి నమ్మకాలు, ఎవరెవరి ప్రయత్నాలు వారివిగావున్నాయి కాని స్పష్టంగా చెప్పగలిగిన వార్తేదీ, విశేషమూ లేదు.

విశేషమనుకుంటే ఒకవార్త వుంది. జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిని ఢిల్లీలో చూడటమేకాదు, హైదరాబాదులో కూడా దర్శించినట్లున్నారు. ఈ సందర్శనాల ఆధారంగా వ్యాపించిన వదంతి ఏమోకాని, జనార్దనరెడ్డి మంత్రి అవుతాడనేమాట మాత్రం వుంది. నెల్లూరులో దానికి ప్రచారమూ వుంది. ఆయున్నదిగవన్నారు ఏదైందీ అర్థంగానిసమాధానం లభించింది.

మిగిలిన అభ్యర్థులు వరుసగరిలో ఎవరు అన్నది మా వూహకు అందని సమస్యగా వుంది.

### కేంద్రమంత్రి

కేంద్ర కార్మికశాఖ డెప్యూటీ మంత్రి శ్రీ పులి వెంకటరెడ్డి 8 తేది ఉదయం 8 గంటలకు జి. టి. లో గూడూరు వస్తారు. అక్కడ్నుంచి వాకాడువెళ్ళి, రాత్రికి మళ్ళీ గూడూరు స్టేషన్లో జి. టి. ఎక్కుతారు.

శ్రీ పులి వెంకటరెడ్డి కేంద్రమంత్రి అయినతర్వాత మనజిల్లాకు రావడం ఇదే మొదటిసారి. అదీ నెల్లూరికి గూడూరికి కాదు; వాకాడుకు!

### కొండయ్యా చౌదరి

రోడ్ల మంత్రి శ్రీ టిపి కొండయ్యా చౌదరి 10 తేది నుండి నాలుగురోజుల పాటు ఉదయగిరినుండి వెంకటగిరివరకు జిల్లా అంతా పర్యటిస్తారు.

### జనార్దనరెడ్డి

మాజీ అయిపోయిన మన మంత్రి శ్రీ జనార్దనరెడ్డి 8 తేది వాకాడు వస్తారట! తర్వాత నెల్లూరుకూడా రావచ్చు.

### ఇస్కపల్లి రాజీ

కొట్లుకొని, పంపుకొని, కొట్టాలు తగలబెట్టుకొని, నానా గందరగోళం చేసుకున్న ఇస్కపల్లి హరిజనుల - పట్టపువారి మధ్య ఎం. ఎల్. ఎ. శ్రీ జి. సుందరరామయ్య మొన్న రాజీ చేశారు. ఇరువర్గాల వారిని సమావేశపరచి, మంచి చెడ్డలు వివరించగా, ఇకముందు సామరస్యంగా, స్నేహపూర్వకంగా నడచుకోడానికి అంగీకరించారట. హర్షించదగిన పని!

### సిమెంట్ - సివిల్ సప్లయిస్

ప్రభుత్వ నిబంధనలు, విధానాలు ప్రజలను అగచాట్లపాలు చేసేవిగా వుంటాయికాని, సుఖపెట్టేవిగా వుండడం లేదు.

సిమెంటు విషయమే తీసుకోండి. దాని వారు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు పర్మిట్ యిస్తున్నారు. ఆ పర్మిట్ ఎత్తుకొని అక్కడికిపోతే, డబ్బు బ్యాంకిలో కట్టి డ్రాప్టు తెమ్మంటారు. ఏమీతెలియని పల్లెటూరివాడికి బ్యాంకికి పోవడం, డ్రాప్టు తీసుకోవడం ఎంత కష్టమో ఆలోచించరు. ఆ డ్రాప్టు తీసుకొనిపోతే, గోడవున్‌కు చీటీ ఇస్తారు. అక్కడకు పోవాలి; పడిగాపులు కాయాలి; అక్కడ లేదంటే ఇంకో గోడవునుకు పోవాలి. ఈ విధంగా సివిల్ సప్లయిస్ నుంచి సిమెంట్ తీసుకోవాలంటే రెండు మూడు రోజులు పడుతుంది; వ్యయప్రయాసలకు గురికావలసి వస్తున్నది. ప్రయివేటు వ్యాపారులంటే ప్రజలు మొగ్గడానికి, ప్రభుత్వ వ్యవస్థ అంటే విముఖత చూపడానికి ఇదేకారణం.

నిబంధనలను సడలించి, ప్రజలకు ఇబ్బందిలేకుండా చేయాలని కలెక్టరుగారిని కోరుకున్నాము. జిల్లాకరకసమూహం అధ్యక్షుడు శ్రీ ఎం. యశ్వంతరరెడ్డికూడా ఈ విషయంలో కలెక్టరకు వ్రాశారట.

### ఐ. ఎన్. టి. యు. సి

ఐ. ఎన్. టి యు. సి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా, విద్యుత్‌శాఖోద్యోగి శ్రీ బి. రాధయ్యను నియమించారు.

రాధయ్య యువకుడు, ఉత్సాహి. కార్మికులకు న్యాయం చేయగలిగినవ్యక్తి.

### మానభంగంలేదు!

పోయిన డిసెంబరులో మహాత్మాగాంధీ నగర్లో నమ్యూద్ గౌస్‌పైన్నిసాజేగం అనే మతస్థిమితంలేని - అనదా స్త్రీక్ష్మమేలేని - యువతిని షాజహాన్ అనే చిన్నబజారు వాసి మానభంగం చేశాడన్న నేరాన్ని అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ పి. రామరెడ్డి విచారించి, కేసు త్రోసివేస్తూ 31 తేది తీర్పుయిచ్చారు.

ఇందులో మహాయువకుంగా శ్రీ పొన్నపోలు మధుసూదనరెడ్డి, ప్రాసిక్యూషన్ తరఫున డిషాల్ పి పి శ్రీ రజాక్ ఆలీ వాదించారు.

### బ్యాంకు సమ్మె

కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకుసిబ్బంది మొన్న 4 తేది మూకుమ్మడిగా సెలవు పెట్టారు. ఉద్యోగాలు, ప్రమోషన్లు, జీతభత్యాలవిషయంలో తమ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించలేదని - దానికి ప్రతిగా జరుపనున్న ఆందోళనలో ఇది తొలిమెట్టు.

తర్వాత ఉద్యోగులసంఘం తరపున,



30 తేది ఎ. సి. నగర్ మునిసిపల్ హైస్కూలు ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న కలెక్టరు టి. మణిరత్నం, ఎమ్మెల్సీ ఎస్. శ్రీరామమూర్తి, ఎమ్మెల్యే కె.వి. సుబ్బారెడ్డి, డి.ఇ.ఓ. సి. జనార్దనరావు, కమీషనరు ఇ. రామచంద్రారెడ్డి.



### బంగారుపతకం

కోవూరుకు చెందిన మెడికల్ విద్యార్థి శ్రీ ఎం. విజయకుమార్ ఎస్ వి. యూనివర్సిటీ ఉత్తమ విద్యార్థిగా బంగారుపతకం పొందారు. విజయకుమార్ తిరుపతి మెడికల్‌కాలేజిలో ఫైనల్ ఇయర్‌లో సర్జరీలో ప్రథములుగా వచ్చారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. రామచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అప్పారావు జాయింట్ కలెక్టరుకు ఒక మెమోరాండం సమర్పించారు.

### అయ్యో, పాపం!

ఎన్. టి. ఎస్. ఉద్యోగి శ్రీ ఎ. వి. సీతారామయ్య తొమ్మిదేళ్ళ కుమారుడు రవికుమార్ కుక్కకాటుతో హఠాత్తుగా దారుణమరణానికి గురియైనారు.

నెలరోజుల క్రితం ఇంట్లోని కుక్కపిల్ల కరిచిందట, పెద్దగాయంకూడాకాదు. జ్వరం వచ్చింది, అది మామూలుజ్వరమనుకున్నారు. కాని తర్వాత కుక్కకాటువల్ల అని తెలుసుకున్నారు. మద్రాసుకు పోయినా ప్రయోజనం లేకుండాపోయింది.

కుక్కకాటును నిర్లక్ష్యంచేసి చాలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. పిచ్చిదేకాదు ఏ కుక్కయినా విషం విషమే. ఆ విషయాన్నిగమనించి వెంటనే చికిత్సచేయించుకోవడం మంచిది.

### మరణాలు

మద్రాసులో తిరుపతి డివిజన్ ఆర్. ఎం. ఎస్. రికార్డాఫీసరుగా వుంటుండిన నెల్లూరీయుడు శ్రీ బి. రంగనాథం 31 తేది హఠాత్తుగా మరణించారు. శ్రీ రంగనాథం గూడూరు తాలూకా చింతవరం పొన్నపోలవారి. నెల్లూరు ఆర్. ఎం. ఎస్. లో దాదాపు ఇరవయ్యేళ్ళు వివిధ స్థాయిల్లో పనిచేసి, పనిమంతుడిగా తలలో నాలుకగా, ప్రీతి పాత్రుడుగా వుండిన సజ్జనుడు.

o o o

కొరుటూరు శ్రీ పట్నం పేరారెడ్డి (80) 2 తేది గుండెపోటుతో మరణించారు. పేరారెడ్డి ఖ్యాతిమైన మనిషి, మంచివాడు. ★



# స్మృత్యంజలి

మా తండ్రి

## పట్నం పేరారెడ్డిగారు

2-11-80 తేది ఉదయం స్వర్గస్థులైరి.

వారి కర్మక్రతువులు

13-11-80 గురువారం

కొరుటూరులో మా స్వగృహమున జరుగును.

వారి పవిత్రాత్మకు

మా స్మృత్యంజలి.

-పట్నం మాధవరెడ్డి

పట్నం కేశవరెడ్డి.

"అనుపమ" సంస్థనుండి అనుపమ చిత్రాల నందించిన......

# తిలక్ బాబూ! నీ వెక్కడున్నావు?

కొంతమంది దర్శకుల సినిమాలు చూస్తుంటే, వీళ్ళు యిక సినిమాలు తీయడం మానుకుంటే బాగుంటుందని పిస్తుంది. కొంతమంది దర్శకుల పాత సినిమాలు తలుచుకుంటే, వీళ్ళు మళ్ళీ రంగంలోకిదిగితే, ఈ ఫార్ములా చెత్త్రం (చెత్త్రం అంటే చెత్త చిత్రం అని గమనించ ప్రార్థన) బాటలో కాకుండా తమదైన శైలిలో సినిమాలు తీస్తే ఎంత బావుంటుందనిపిస్తుంది.

ఈమధ్య 'ఉయ్యాల జంపాల' చిత్రం లోని 'కొండగాలి తిరిగింది, గుండె ఊసులాడింది. గోదావరి వరదలాగ కోరిక చెంరేగింది' పాటను రేడియోలో విన్నప్పుడు యిల్లా అనిపించింది.

కె. బి. తిలక్! ఒకప్పుడు ఈపేరు హృదయరంజక చిత్రాలకి మారుపేరు. ఆయన తొలిచిత్రం 'ముద్దుబిడ్డ' నుంచి 'భూమికోసం' వరకు మానవానుబంధాల లోయలనుచూపే ప్రయత్నిమే చేశాడాయన. ఎమ్. ఎల్. ఎ, అత్తా ఒకింటి కోడలే, ఈడు-జోడు, ఉయ్యాల- జంపాల-యిల్లా తన 'అనుపమ' సంస్థ నుంచి నిజంగా అనుపమ చలనచిత్రాలే అందించాడు తిలక్.

సినిమా అనేది కదిలేబొమ్మల కవిత్వా అన్నరహస్యం తెలిసిన చాలా కొద్దిమంది తెలుగుదర్శకులలో తిలక్ ఒకరు. ఆయన సినిమాలు తీయడం మానివేశాడు 'కొల్లేటి కాపురం' అనుకున్నంతబాగా ఆడకపోవడంతో నిరాశపడినట్టున్నాడు; ఆతరువాత సినిమాపేరే ఎత్తలేనంతవరకు ఒక్క కథ యేదో సిద్ధంగా వుంది, హిందీ లో తెలుగులో తీస్తానన్నారు, మూడేళ్ళక్రితం ఒకసారి 'పాదుషా'తో-అ పరిచారిక ఏమైందో తెలియదు. హైదరాబాదుకు మకాం మార్చారు- సంసారంతోసహా, మద్రాసు నుంచి. ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ కామర్స్ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించాడు - రాష్ట్ర సమాచార పౌర సంబంధశాఖ డైరెక్టర్ జనరల్ గా శ్రీ

## సినిమా ★ 'పాదుషా'

బాజీవున్నప్పుడు, ఆయనతో ఈయన సాన్నిహిత్యంవల్ల రాష్ట్ర చలనచిత్ర విధానాలనిగురించి సలహాలిస్తూ ఎప్పుడూ బాజీతోనే మసులుతూ కనిపించేవాడు. ఈ ప్రభుత్వం సంగతి తెలిసివుండికూడా చిన్న పిల్లవాడిలా యెందుకల్లా పాకులాడతాడని పించేది. జగ్గయ్య. జమున, గుమ్మడి, యిలా ఆయనకి బాగా కావలసినవారు, పరిశ్రమలో కొందరు స్థిరపడిపోయిన వారున్నారు. తిలక్ ఏదైనాచేస్తే, తలా ఒకచేయివేస్తారు పెండ్యాల సరే సరి. శ్రీశ్రీ కూడా అంతే; ఆరుద్ర ఆయనకి అనుంగు మిత్రుడు. కొత్తతరం కవులతో కూడా ఆయనకి సంబంధబాంధవ్యాలున్నాయి- ఇలాంటియనకి కావలసినవారు- ఆయన మళ్ళీ క్లాసినిమాలవైపు దృష్టి మళ్ళిస్తే సహకరించేవారు చాలామంది వున్నారు.

అయ్యా, తిలక్ బాబూ, ఆంధ్రప్రభుత్వాన్నో, అధికార యంత్రాంగాన్నో బాగు చేయాలనే ప్రయత్నం మానుకో, ఆంధ్ర ప్రేక్షకుల్ని అలరించే సినిమా తీయి; చూసి సంతోషిస్తాం!

### కోదండరామిరెడ్డికి పద్మావతీ ఫిలింస్ చిత్రం

హిందీలో విజయవంతమైన రాజశ్రీ వారి 'తపస్య' తెలుగు యావి కి దర్శకత్వం వహించిన కోదండరామిరెడ్డికి మరి రెండుచిత్రాలకి దర్శకత్వం వహించె అవకాశం లభించింది. పద్మావతి ఫిలింస్ అధిపతి యు. సూర్యనారాయణబాబు, 1981 జనవరి నుంచి నిర్మించనున్న చిత్రానికి కోదండరామిరెడ్డిని దర్శకుడిగా నియమించాడు.

ఇటీవలనే 'పెరిపెల్లె పిల్చింది' చిత్రం నిర్మించిన రవికళామందిర్ (కే. శే. ఆదుర్తిగారి సంస్థ) వారి తదుపరిచిత్రానికి కూడా రెడ్డి దర్శకత్వంవహిస్తారు. తెలుగు 'తపస్య'పేరు 'సంధ్య'!సంధ్యగా సుజాత (హిందీలో రాఖీ నటించింది. పరీక్షిత్ సహాని ధీరొంతి పాత్రని శ్రీధర్ వేశాడు తెలుగులో.

— కొరవ 11 వ పేజీ

చారిత్రకంగా అభూతకల్పనే అయినా కథబాగుంది - కథనం ఘోరంగావుంది!

# సర్దార్ పాపారాయుడు

స్వాతంత్ర్య సమరమహోధోమానికి తమజీవితాలను రక్తాహుతిచేసిన విప్లవ కారులు ఎందరోవున్నారు అపూర్వచరితులలో, అల్లూరి సీతారామరాజువంటి విప్లవ కారులు ఒక ప్రజాఉద్యమంద్వారా బ్రిటీషు వారిగుండెలలో నిద్రపోలేదు. ఇంకొందరు, అడవిబాటలో నడచి తమతమ ప్రాంతాలలో చిన్న చిన్న పితూరీలు లేవదీసి బ్రిటీషు వారికిఎక్కువలోజిల్లాలైనారు. సీతారామరాజు చరిత్రలో సుస్థిరస్థానం ఏర్పరచుకుంటే మిగతా జానపద గాథలలో, పాటలలో చిరంజీవులైనారు.

చిన్నపరెడ్డి, నరసింహారెడ్డి వంటివారందరూ జానపదవీరులే. వారితో సమంగా, జానపద సాహిత్యంలో స్థానంపొందిన ఎరొంపీరుడు పాపారాయుడు. అయితే స్వాతంత్ర్యపోరాటంలో ఆయన ఉనికి, స్థానం తెల్పడానికి నిర్దిష్టమైన చారిత్రక ఆధారాలేవీ వున్నట్లులేవు. పాపారాయుడు జీవితమొకగాథ. లెజెండ్ (దీనికి సరైన తెలుగుపదం తోచడంలేదు). ఈ గాథల ఆధారంగానే, వాలాసిడ్లక్రింద, కొంగర జగ్గయ్య 'శభాష్ పాపన్న' చిత్రం తీసి పెట్టుకున్నారు.

దాసరివారి సరికొత్త చిత్రానికికూడా 'పాపారాయుడు' పేరు వుండడంవల్ల, ఆ జానపద వీరుని జీవితాన్నే చిత్రంగామలచి వుంటవచ్చునను కొన్నాను. ఐతే ఈ చిత్రంలో, అసలు పాపారాయుడు లేడు; దాసరి వారి 'బైసిక్ థీఫ్' (దీనికి తెలుగు తోచిరావడంలేదు) అవటగ్గ, ఇంకొక పాపారాయుడు పుట్టాడు.'సర్దార్ పాపారాయుడు'లో!

స్వాతంత్ర్య సముపార్జనకోసం తమ సర్వస్వాన్నీ ఒడ్డి, పోరాడిన వస్తుం తంటే, ఆనాడు బ్రిటీషువారి మోచేతులు నీరుతాగిన వయవంచకులే. ఇప్పటి సమాజంలో స్వాతంత్ర్యయోధులుగా చలావణీ అవుతున్నారు. వారి నిజ

### ప్రసాద్

స్వరూపం బట్టబయలు చేయడం దేశభక్తులందరి కర్తవ్యం. ఇదీ ఈ చిత్రంలోని సందేశం.

ఈ సందేశాన్ని ఊపిరిగా చేసుకొని, దాసరి నారాయణరావు (చెప్పడం మరచాను ఈ చిత్రానికి కథ మాటలు, పాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వాలన్నీ దాసరివారివే) ఒక అద్భుతమైన కథ అల్లారు.

సెల్లార్ పాపారాయుడు ఒక విప్లవ వీరుడు. అతని దాటికి బ్రిటీష్ సైన్యాలు హడలిచచ్చేవి. ఐతే, ముగ్గురు 'దేశీయుల'కుట్రవల్ల పాపారాయుడు బ్రిటీషువారి వలలోచిక్కి జైలుపాలౌతాడు. అక్కడా ఈ ముగ్గురూచేరి, పాపారాయుడ్ని ఒక హత్యానేరంలో ఇరికించి, తద్వారా అపారమైన సంపద పొందుతారు. అప్పటికే

— కొరవ 11 పేజీలో





భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్

ఆస్ బెస్టాస్ సిమెంట్

డోరియా రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- ఆదా అయినవి

హైదరాబాద్ ఆస్ బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్ బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

దేవిశెట్టి నమ్మలవార్ శెట్టి కోవూరు (నడుగుపాడు వై జీస్టేషన్), నెల్లూరు జిల్లా (ఫోను : 85)
ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్స్ బ్రాంచిపేట, నెల్లూరు - 524 001 (ఫోను : 2)
రావు అండ్ కుమార్ 1/130, బ్రాంచిపేట, నెల్లూరు-524 001 (ఫోను : 888)
సప్తాద్రి ఏజన్సీస్ 808/10, శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు - 524 002 (ఫోను : 831)
ఎమ్. రామకృష్ణ రెడ్డి గూడ్స్ షెడ్ ఎదుట, గూడూరు, నెల్లూరు జిల్లా (ఫోను : 320 PP)
టంగుటూరు గురవయ్య అండ్ కంపెని కావలి, నెల్లూరు జిల్లా (ఫోను : 170)
లక్ష్మి ట్రేడింగ్ కంపెని నెల్లూరు (ఫోను : 383)
పక్కిచెర్ల వీరయ్య నెల్లూరు (ఫోను : 2290)
రహీమ్ టింబర్ డిపో నెల్లూరు జిల్లా (ఫోను : 18)

8014

# సర్దార్ పాపారాయుడు

(8వ పేజీ తరువాత)

దేశానికి స్వాతంత్ర్యం వస్తుంది; పాపారాయుడు ఆరోజే దేశద్రోహిగా నిందం పాలౌతాడు.

కథలో ఇది పూర్వరంగం.

పాపారాయుడికి, తన ఉద్యమకాలంలోనే ఒక యువతితో పరిచయమవుతుంది. ఆమె గర్భవతి అయ్యేనాటికి, అతను జైలులోవుంటాడు. ఆ సంగతి ఆమెకు తెలియదు. ఐతే ఆమెకు పుట్టినబిడ్డ పోలీసు ఇన్స్పెక్టరవుతాడు. ఈలోగా పాపారాయుడు జైలునుంచి విడుదల కావడం, తనను హత్యానేరంలో ఇరికించిన నయవంచకులమీద కక్షసాధించ తలపెట్టడం, అప్రయత్నంలో కొడుకే తండ్రిని ఎదుర్కోవడం, తర్వాత, అతనే తండ్రినితెలిసీ బంధించడం....ఆఖర్న, పాపారాయుడిచేతిలో మొదటి ముగ్గురి చావు....ఇది తర్వాతి కథ.

కథమాత్రం అద్భుతంగా వుంది. ఐతే కథతో చారిత్రకాంశాలు ముడిపెట్టినందువల్ల, చారిత్రకంగా చూస్తే మాత్రం అసహజంగా, అభూత కల్పనగా కన్పిస్తుంది.

దీన్ని కేవలం కల్పనగా తీసుకున్నా, కథను ఎంతనేర్పుగా అల్లారో, కథనాన్ని అంత ఘోరంగా అధమపాల్జేసారు.

చిత్రం, పాపారాయుడుతో మొదలుకాదు; పోలీసు ఇన్స్పెక్టరుతో నూ మొదలుకాదు; ఒక పొగరుబోతు పిల్ల రాకతోనే ప్రారంభమవుతుంది. అక్కడనుంచి సగభాగందాకా, ఆ పిల్లతో పోలీసు ఇన్స్పెక్టర్ ప్రేమాయణాలు, పిచ్చిపాటలు, పిల్లిగంతులు ... పరమ రోతగా వుంది.

పోనీ, తొలిభాగం దీనికి పరిమితంచేసి, మలిభాగం వరకైనా సీరియస్‌గా నడిపారా అంటే, అదీలేదు. కథ మంచిరసపట్టులో, ఊపిరి సల్పని ఉత్కంఠతో సాగేటప్పుడు హఠాత్తుగా మధ్యలో 'శ్రీదేవి' పాటపెట్టి కథనే రేపచేశారు దాసరి.

చిత్రంలో ఈ యుగళగీతాలు, రోత సన్నివేశాలు ఏరివేసి, సర్దార్ పాపారాయుడుకు సంబంధించిన సన్నివేశాలన్నింటినీ ఒకటిగా ఊహించుకుంటే, మిగతావన్నీ పీడకలగా మరచిపోగలిగితేమాత్రం చిత్రం ఎంతో బాగుంటుంది.

కథకు, కథనానికి ఎన్టీ రామారావే జీవం, జవం. సర్దార్ పాపారాయుడుగా రామారావు నటన అద్వితీయమైనది. ఏ సన్నివేశంలోనూ అతనిది నటన అన్పించదు. ఆ రోజుల సజీవమైన పాత్రగానే మనకు కన్పిస్తుంది.

పాపారాయుడిగా ఎంతటి మరపురాని నటన ప్రదర్శించారో, అతనికొడుకుగా అంతహీనంగా నటించారు. ఆచిందులు, ఆ గంతులు, ఆ పొర్లికింతలు, కౌగిలింతలు పరమరోతగా, జుగుప్సాకరంగా వున్నాయి.

శ్రీదేవి వుంది - శుద్ధదండగపాత్ర ఆమెది. కేవలం పాటలకోసమే కల్పించినట్లుంది. రావు గోపాలరావు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య - వయవంచక త్రయం-, ఇంకా గుమ్మడి వగైరాలంతా వున్నారు.

పాటలన్నీ దాసరివే. ఒక్కటీ సుసార వతంగా, సంస్కారవంతంగాలేదు.

కథలో అల్లూరి సీతారామరాజు బుర్రకథ ఒకటి చెప్పించారు. సీతారామరాజుగా ఎన్టీరామారావు అద్భుతంగా నటించారుగాని, ఆఖర్న, ఆయన చావు చిత్రీకరించిన తీరుమాత్రం బాగాలేదు.

చరిత్రను వక్రీకరించి, చారిత్రక పురుషులకు లేనిపోని గొప్పదనం కట్టబెట్టడానికి ప్రయత్నించడం- దుస్సాహసమే అవుతుంది. దానివల్ల ఫలితంకూడా వుండదు. ★

## సినిమా

(8వ పేజీ తరువాత)

### "గాంధీజీ"కి ధనసహాయం సబబే!

సర్ రిచర్డ్ అటెన్‌బరో గాంధీపై నిర్మిస్తున్న చిత్రానికి భారత ప్రభుత్వం అయిదు కోట్ల రూపాయల ఆర్థికసహాయం చేయడం అర్థరహితమని విమర్శిస్తున్న వారి నేమనాలో అర్థంకావడంలేదు. గాంధీమీద సినిమా తీయడమో మానడమో నిర్ణయించవలసింది విమర్శకులుకాదు. ఆ స్వేచ్ఛ అటెన్‌బరోకువుంది. అట్లాగే, అటెన్‌బరోకు సహాయం చేయాలా లేదా అన్నఅంశంలోకూడా భారతప్రభుత్వానికి స్వేచ్ఛవుంది. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను వెకవెక్కించడం మన విమర్శకులు ఊహిస్తున్నంత తేలిక కాదు. "ఆ మాత్రం సినిమా తీసేవాళ్ళు యిక్కడలేరా అంతడబ్బు యిచ్చేశాక్కే వుంటే" అనడం అమాయకత్వమే అవుతుంది. అసలు మన సినిమాలని నాటకాస్థాయిని దాటకుండాచేసింది ఈ అహంభావమే. తగలబడుతున్న రైలుబండిని రూపొందించి చిత్రీకరించలేని మనం, అంతర్జాతీయ ప్రదర్శనకి ఉద్దేశించబడిన 'గాంధీజీ' వంటి భారీ చిత్రాన్ని యెట్లా తీయగలం! అటెన్‌బరో తీసిన 'ఎ బ్రిడ్జ్ టూ ఫార్' (A Bridge too far) చూసినవాళ్ళకి ఆయన దర్శకత్వంలో 'గాంధీజీ' చిత్రం యెట్లా రూపొందనున్నదో అర్థమవుతుంది. మనకి బాగాతెలియని రంగాల్లో - పరిశ్రమలలో, భారీప్రాజెక్టుల నిర్మాణంలో- విదేశీనిపుణుల సహకారాన్ని యెట్లా తీసుకుంటున్నామో, చలనచిత్ర రంగంలోకూడా అట్లాగే స్వీకరించడం తప్పేమీకాదు. హాలీవుడ్ నిర్మాతలు తమకి అంతగా తెలియని వాస్తవ జీవిత చిత్రాన్ని నిర్మించడానికి యిటీవల సత్యజిత్‌రాయ్‌ని ఆహ్వానించలేదా! అట్లాగే యిదీ. అటెన్‌బరో గాంధీజీ సమర వాస్తవ ఘటనల్ని చిత్రించడనే ఆశిద్దాం. భగవత్‌సింగ్ వంటి పోరాటవీరుల చరిత్రని అటెన్‌బరో యెలా ప్రదర్శిస్తాడో చూడాలి!

### బాలసుబ్రహ్మణ్యం వ్రతం!

వనజ సినీ ఆర్ట్స్ పతాకంలో నిర్మాత కృష్ణంరాజు నిర్మిస్తున్న 'త్యాగయ్య' నిర్మాణ కార్యకలాపాలు అక్టోబరు 20వ ప్రారంభమైన పాటల రికార్డింగ్‌తో ఉధృతంగా సాగుతున్నాయి. శ్రీగణపతిని సేవింపరారే అనే పిచ్చేశ్వర స్తుతితో మొదలైన ఈ రికార్డింగ్ కార్యక్రమం నాలుగురోజులపాటు సాగింది. ఈ చిత్రంలోని పాటలన్నీ రికార్డ్ చేసేవరకు వేరే పాటలు పాడకూడదని వ్రతంపూని ఆ విధంగానే చేశారు బాలసుబ్రహ్మణ్యం.

సాధారణంగా బాలసుబ్రహ్మణ్యం రోజుకి నాలుగు సినిమాలకోసం నాలుగు రకాల పాటలు పాడుతుంటారు! ముళ్ళపూడి వెంకటరమణ స్క్రీన్‌ప్లే మాటలు రాస్తున్న త్యాగయ్యకి దర్శకుడు బాపు. కెమెరా బాబా ఆజ్మీ. సంగీతం కె. వి. మహాదేవన్. డిసెంబర్ నుంచి షూటింగు జరుపుకోనున్న ఈచిత్రంలో త్యాగయ్యగా జె. వి. సోమయాజులు నటిస్తున్నారు.

### ప్రేమాభిషేకం

అక్కినేని, జయసుధ, శ్రీదేవి, మురళీమోహన్, కవిత, నిర్మలం, మోహన్‌బాబు మొదలైనవారు నటిస్తున్న అన్నపూర్ణ స్టుడియోస్‌వారి 'ప్రేమాభిషేకం' వర్ణచిత్రం రెండవ షెడ్యూలు అక్టోబరు 21 నుంచి 31 వరకు హైదరాబాదులో జరిగింది. దర్శకుడు దాసరి నారాయణరావు రచించిన మూడుపాటల్ని అక్కినేని నాగేశ్వరరావు, శ్రీదేవి, జయసుధమీద చిత్రీకరించారు. నాగార్జున అక్కినేని, వెంకట్ అక్కినేని నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అన్నపూర్ణానాగేశ్వరరావు సమర్పిస్తున్నారు.

### నవంబరులో పులిబిడ్డ

వి. మధుసూదనరావు దర్శకత్వంలో నాదు శేషగిరిరావు నిర్మించిన 'పులిబిడ్డ' నిర్మాణం పూర్తయింది. కృష్ణంరాజు, శ్రీదేవి, అంజలీదేవి, జానకి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి వగైరా నటించిన ఈ చిత్రం నవంబరు చివరివారంలో విడుదల.

### సాంస్కృతిక వ్యవహారాల డైరెక్టరుగా సోమయాజులు

శంకరాభరణం చిత్రంలో తారాపథాన్ని అందుకున్న ప్రఖ్యాత రంగస్థల నటుడు జె. వి. సోమయాజులుని రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల డైరెక్టరుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నియామకానికి ముందు శ్రీ సోమయాజులు విశాఖపట్నం డిప్యూటీకలెక్టరుగా వుండేవారు. సోమయాజులు ఆధ్వర్యంలోనైనా ప్రభుత్వ నిధులు ఆధునిక నాటకరంగ వికాసానికి, ఆంధ్రసాహిత్యంలో ఆరోగ్యకర ధోరణుల ప్రోత్సాహానికి సద్వినియోగం కాగలవని ఆశిద్దాం.

### రెండుపుట్ల పంట

(4వ పేజీ తరువాత)

ఖరీఫ్‌లో మెలిగొలకులు వేయని చోట్ల డిసెంబరులో ముందుగా నారుపోసి రబీవరి నాటువేయడానికి పరీక్షించిన మూడురకాలలో ఎమ్.ఎల్.ఆర్. 13969 అధిక దిగుబడినిచ్చే రకమని ఈ పరిశోధనవల్ల స్పష్టమైంది. ★

